# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 21-08-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం ఈ రోజు సమావేశమైంది.**
2. **రాజధాని పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు.**
3. **ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బి.సుదర్శన్ రెడ్డి ఈ రోజు నామినేషన్ దాఖలు చేశారు.**
4. **అర్హులైన చేనేత కార్మికులకు ముద్ర రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడించారు.**
5. **వినాయకచవితి మండపాలకు అనుమతులు పొందేందుకు వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు.**

==========================

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం ఈ రోజు సమావేశమైంది. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో పలు అంశాలపై మంత్రి వర్గం చర్చిస్తోంది. సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలు, పర్యాటక ప్రాజెక్టులకు భూముల కేటాయింపు మార్గదర్శకాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పుకు సంబంధించి నాలా చట్టసవరణలకు కేబినెట్ ఆమోద ముద్ర తెలిపే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

--------------------------

జిల్లాల పునర్వి భజన, మార్పు చేర్పులపై ఏర్పాటు చేసిన రాష్ట్ర మంత్రి వర్గ ఉప సంఘం జిల్లాల పర్యటన షెడ్యూల్ ను ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసింది. 3 బృందాలుగా మంత్రులు రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ నెల 29, 30 తేదీల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పు గోదావరి జిల్లాల్లో మంత్రులు అనగాని సత్య ప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, వి అనిత పర్యటించనున్నారు.. ఈ నెల 29న పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో మంత్రులు నాదెండ్ల మనోహర్ , పి.నారాయణ పర్యటించనుండగా... ఈ నెల 30న ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలలో మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్య కుమార్ యాదవ్ పర్యటించనున్నారని అధికారులు తెలిపారు.

---

అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కురగల్లు వద్ద జాతీయ రహదారికి పడిన గండి పనులను మంత్రి నిన్న పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజధాని పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉద్యోగుల భవన సముదాయాల పనులు పూర్తి కానున్నాయని, సీడ్ యాక్సెస్ రహదారి అందుబాటులోకి రానుందని నారాయణ తెలియజేస్తూ,

వాయిస్ 23 సెకన్లు

---

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డి ఈ రోజు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు పలువురు ఇండియా కూటమి సభ్యులు పాల్గొన్నారు. కాగా నిన్న ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ ను దాఖలు చేశారు. నామినేషన్ల దాఖలుకు ఈ రోజు చివరి తేదీ. సెప్టెంబర్ 9న ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు కూడా అదే రోజున జరగనుంది.

---

అర్హులైన చేనేత కార్మికులకు ముద్ర రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో చేనేత, జౌళి శాఖ శాఖాధికారులతో మంత్రి నిన్న సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్తును అందజేసేలా గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచాలని, నూతన డిజైన్లతో తయారు చేసిన చేనేత దుస్తులపై సామాజిక మాధ్యమాల ద్వారా వినియోగదారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు

---

లోక్ సభలో ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ 2025-బిల్లు ఆమోదం పొందటంతో దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జార్ఖండ్ లోని హజారీబాగ్ జిల్లాలోని మండైఖుర్ద్ లో ఉంటున్న సురేష్ కుమార్ మహతో బిల్లు ఆమోదం పొందడాన్ని స్వాగతించారు. ఆన్‌లైన్ గేమింగ్ కారణంగా 21 ఏళ్ల కుమారుడు దాదాపు 15 లక్షల రూపాయలు కోల్పోయి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా జరిగే ప్రతికూల ప్రభావాల నుండి వ్యక్తులను, ముఖ్యంగా యువతను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వ కృషి ప్రశంసనీయమన్నారు.

---

వినాయకచవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ఎలాంటి రుసుములూ చెల్లించవలసిన అవసరం లేకుండా అనుమతులు పొందేందుకు ganeshutsav.net వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఒక ప్రకటన లో తెలిపారు. దరఖాస్తుదారులు వారి చిరునామా, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, కమిటీ సభ్యుల ఫోన్ నంబర్లు, నిమజ్జనం తేదీ, సమయం, విగ్రహాన్ని ఏ వాహనంలో తీసుకెళ్తారనే వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ వివరాల మేరకు స్థానిక పోలీసులు పరిశీలించి, మండపాలకు అనుమతులిస్తారని చెప్పారు. పోలీసులు జారీ చేసే నిరభ్యంతర పత్రం ఎన్‌వోసిని దరఖాస్తుదారు వెబ్‌సైట్ నుంచే డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు ఈ అవకాశాన్ని

సద్వినియోగం చేసుకోవాలని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా కోరారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 125వ సంచిక ఈనెల 31వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది."మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 29వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

వృద్ధులను లక్ష్యంగా చేసుకునే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్, కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ ఆంధ్రప్రదేశ్ ప్రాంత అధికారి తారప్రసాద్ అన్నారు. జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని టెలి కమ్యూనికేషన్ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తారప్రసాద్ మాట్లాడుతూ, వాయిస్ 26 సెకన్లు

---------------------------

ప్రకాశం బ్యారేజికి వచ్చే వరద నీటిని సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ యం ధ్యానచంద్ర తెలిపారు. విజయవాడ రామలింగేశ్వర నగర్ రిటైనింగ్ వాల్ వద్ద వరద ముందస్తు చర్యల్లో భాగంగా చేసిన ఏర్పాట్లను ఆయన నిన్న పరిశీలించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ, బ్యారేజ్ రెగ్యులేటర్ వద్ద నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణానది ప్రవాహం, వెలగలేరు వద్ద బుడమేరు ప్రవాహం స్థిరంగా ఉన్నాయని చెప్పారు. అయినప్పటికీ వరద ముందస్తు జాగ్రత్త చర్యలను చేపట్టామని తెలిపారు.

---------------------------

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ రోజు లాభాలలో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి సెన్సెక్స్ 267 పాయింట్ల లాభంతో 82 వేల 129 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 61 పాయింట్ల లాభంతో 25 వేల 112 వద్ద ట్రేడవుతోంది.

---------------------------

రాష్ట్రం లో దిగువ ట్రోపో ఆవరణలో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో రానున్న మూడురోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి జి.లక్ష్మీ తెలియజేస్తూ...

వాయిస్ ..30 సెకన్లు

---------------------------

దీపావళి, ఛత్ పండుగల సందర్భంగా 12 వేల ప్రత్యేక రైళ్లను నడపనున్నామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. పండగల రద్దీ దృష్ట్యా ప్రయాణికుల సౌలభ్యం కోసం ఢిల్లీ, గయ, సహర్సా, అమృత్ సర్ , ఛప్రా, ముజఫర్పూర్, హైదరాబాద్ నగరాలను అనుసంధానించేలా నాలుగు కొత్త అమృత్ భారత్ రైళ్లను ప్రారంభిస్తామని తెలిపారు.

=====================